SRI TV
శతఘ్ని న్యూస్
జనగళమే మా గళం
గురువారం, 10 మార్చి 2022

సభా ప్రాంగణానికి

శ్రీ దామోదరం సంజీవయ్య చైతన్య వేదిక గా నామకరణం

★మంగళగిరి మీడియా సమావేశంలో పీఏసీ ఛైర్మన్ నాదెండ్ల మనోహర్

పేద దళిత కుటుంబం నుంచి ఉన్నత స్థాయికి వెళ్లి, రాజకీయాల్లో కడవరకు నీతి, నిజాయితీలతో బతికిన మహోన్నత వ్యక్తి దామోదరం సంజీవయ్య గారు. ఆయన స్ఫూర్తిని ప్రతి ఒక్కరిలో నింపాలనే సంకల్పంతో అధ్యక్షులు పవన్ కళ్యాణ్ జనసేన పార్టీ ఆవిర్భావ సభ ప్రాంగణానికి "శ్రీ దామోదరం సంజీవయ్య చైతన్య వేదిక"గా నామకరణం చేశారని పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ ఛైర్మన్ నాదెండ్ల మనోహర్ గారు వెల్లడించారు. రాష్ట్ర ప్రజల శ్రేయస్సు కోసం, పార్టీ భవిష్యత్తు కార్యచరణ ప్రకటించడం కోసం ఒక రాజకీయ పార్టీగా సభను నిర్వహించుకునేందుకు ఏర్పాట్లు చేసుకుంటుంటే ఇన్ని ఇబ్బందులు, ఆటంకాలు కల్పించడం చాలా దురదృష్టకరమన్నారు. గత నెల 28వ తేదీన సభకు అనుమతి, బందోబస్తు కోసం డీజీపీ కార్యాలయానికి లెటర్ రాస్తే ఇప్పటికి అనుమతి లభించటం పట్ల హర్షం వ్యక్తం చేశారు. మంగళగిరి పార్టీ కార్యాలయంలో బుధవారం సాయంత్రం జరిగిన మీడియా సమావేశంలో నాదెండ్ల మనోహర్ గారు మాట్లాడుతూ... " సభకు చక చక ఏర్పాట్లు జరుగుతున్నాయి. సభ నిర్వహణకు 12 కమిటీలు నియమించుకున్నాం. అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ప్రసంగం కోసం లక్షలమంది తరలివస్తారని తెలిసీ ప్రభుత్వం సృష్టిస్తోన్న ఆటంకాలు వర్ణనాతీతం. రాజకీయ ఒత్తిళ్లతో సభ కోసం ఇప్పటికే మూడు ప్రాంతాలు మార్చుకోవాల్సి వచ్చింది. చివరకు మంగళగిరి నియోజకవర్గం ఇప్పటం గ్రామస్థులు పెద్ద మనసుతో సభ నిర్వహణకు స్థలాన్ని ఇచ్చారు. వారికి పార్టీ తరపున కృతజ్ఞతలు తెలుపుతున్నాం.

★ఎవరెన్ని ఆటంకాలు కల్పించినా సభను విజయవంతం చేస్తాం

ఆవిర్భావ సభకు సహాయ, సహకారాలు అందించాలని కోరుతూ గత నెల 28న డిజీపీ కార్యాలయానికి ఉత్తరం అందించాం. లెటర్ ఇచ్చి10 రోజులు గడుస్తున్నా ఇప్పటి వరకు అటునుంచి ఎటువంటి సమాధానం రాలేదు. సభకు అనుమతుల కోసం మా పార్టీ నాయకులు అనేక మంది పోలీసు ఉన్నతాధికారులను కలిశారు. ఫోన్లు చేశారు, ఇ మెయిల్స్ పంపించారు. జిల్లా ఎస్పీ గారిని కలవడానికి వెళితే నాలుగు గంటలు వెయిట్ చేయించి కలవకుండానే వెళ్లిపోయారు. జిల్లా కలెక్టర్ గారికి అప్లికేషన్ పెట్టినా అక్కడ నుంచి కూడా కనీస స్పందన రాలేదు. నిన్న మొన్నటి వరకు పోలీస్ శాఖ నుంచి స్పందన వస్తుందని ఎదురు చూశాం. ఇప్పటికీ రాకపోవడంతో పార్టీ పెద్దలతో చర్చించాం, పవన్ కళ్యాణ్ గారిని సంప్రదించాం.అందరి సలహా మేరకు సభకు అనుమతులు కోసం రేపు హైకోర్టులో పిటిషన్ వేయాలని నిర్ణయించుకున్న ట్లు అనుమతి రాకముందు మీడియాతో మాట్లాడుతూ మనోహర్ గారు అన్నారు. మా పార్టీ నాయకులు, జనసైనికులు, వాలంటీర్లు ఉన్నారు. సభను సజావుగా నిర్వహించేందుకు 12 కమిటీలు పనిచేస్తాయి. రాష్ట్ర చరిత్రలో కనీవినీ ఎరుగని రీతిలో సభను విజయవంతం చేసుకుంటాం.

★జనసైనికులతో పెట్టుకోవద్దు

పార్టీ భవిష్యత్ కార్యాచరణ, క్షేత్రస్థాయిలో బలోపేతం, ముందుముందు ఎటువంటి కార్యక్రమాలు చేయబోతున్నాం వంటి అంశాలపై అధ్యక్షులు పవన్ కళ్యాణ్ పార్టీ శ్రేణులకు వివరించడం కోసం సభను ఏర్పాటు చేసుకుంటే దానికి ఇన్ని ఆటంకాలు సృష్టించడం బాధాకరం. మొండి వైఖరి, విపరీత ధోరణితో ఉన్న ముఖ్యమంత్రి ఆలోచన విధానంలో మార్పు వస్తుందని ఆశించాం. అది ఎక్కడ కూడా కనిపించలేదు. ప్రభుత్వంలో చాలా మంది అనుభవజ్ఞులైన పెద్దలు ఉన్నారు. అధికార యంత్రాంగం ఉంది. మీలాంటి పెద్దలైనా చొరవ చూపించి సభకు ఆటంకాలు సృష్టించకుండా... సభ సజావుగా, శాంతియుతంగా జరిగేటట్లు ఒక ప్రయత్నం చేస్తారని ఆశిస్తున్నాం. పాలకులకు మరోసారి చెబుతున్నాం. జనసైనికులు, వీరమహిళలతో పెట్టుకోకండి. మా పార్టీలో వాళ్లే బలమైన శక్తి. అధ్యక్షులు పవన్ కళ్యాణ్ నాయకత్వం కోసం ప్రజలు, యువత ఎదురు చూస్తున్నారు.

★సినీ పెద్దలు ప్రజల తరపున నిలబడాలి

అధ్యక్షులు పవన్ కళ్యాణ్ పేరు ఎత్తితే ప్రభుత్వం ఎందుకు ఉలిక్కి పడుతోందో అర్థం కావడం లేదు. సినిమా పరిశ్రమలో విజయం అనేది ప్రజలపై ఆధారపడి ఉంటుంది. సినిమా బాగుంటే ఒకటికి నాలుగు సార్లు చూస్తారు. లేకపోతే ఒక్కసారి చూసి వదిలేస్తారు. ముఖ్యమంత్రి ఆలోచన వైఖరి విచిత్రంగా అనిపిస్తోంది. ప్రజలు పేదవాళ్లు అని చెప్పి వకీల్ సాబ్ సినిమా అప్పుడు టికెట్ రేట్లు తగ్గించిన ఆయన... ఇప్పుడు ప్రజలంతా ధనవంతులు అయిపోయారో, లేక అప్పు తెచ్చిన రూ.7 లక్షల కోట్లతో వారిని ధనవంతులను చేశారో తెలియదు గానీ సినిమా టికెట్ల రేట్లు పెంచుతున్నామని జీవో ఇచ్చారు. దీనికి ముఖ్యమంత్రి ని సినీ పెద్దలు సన్మానించాలని నిర్ణయించడం విని ఆశ్చర్యమేసింది. దేనికోసం ఈ సన్మానం చేస్తున్నారో వివరించాలి. ముఖ్యమంత్రి తీరుతో అన్ని వర్గాలకు అపార నష్టం జరిగింది. సంక్షేమం పేరుతో విపరీతంగా దోపిడీ జరిగింది. సినీ పెద్దలు వైఖరి మార్చుకొని రాష్ట్ర ప్రజల తరపున నిలబడాలి. మీలాంటి వారికే ఇలాంటి పరిస్థితి ఉంటే సామాన్యుడి పరిస్థితి ఏంటి?

★ముఖ్యమంత్రిగా పనిచేసిన రోశయ్యకు సంతాప తీర్మానం పెట్టరా?

శాసనసభ వ్యవహారాలు చూస్తే బాధ కలుగుతోంది. సభలో ప్రతిపక్షాలకు ఎలా సమాధానం చెప్పాలో రోశయ్య గారిని చూసి నేర్చుకోవాలి. ముఖ్యమంత్రిగా పనిచేసిన వ్యక్తికి సంతాప తీర్మానం పెట్టకపోవడం విచారకరం. ఈ సమావేశాలు ముగిసే లోపు ఆయనకు నివాళులు అర్పించాలి. అటువంటి నాయకుల గురించి సభలో చర్చించాలి. నేటి తరం ప్రజాప్రతినిధులకు రోశయ్య గారి పని తీరు వివరించాలి. దీనిపై ముఖ్యమంత్రి స్పందించాలని జనసేన తరపున విజ్ఞప్తి చేస్తున్నామని" అన్నారు.

శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

గురువారం, 10 మార్చి 2022



నాదెండ్ల మనోహర్ సమక్షంలో జనసేనలో చేరికలు

శతఘ్ని న్యూస్: కాకినాడ రూరల్ నియోజకవర్గం నుంచి వివిధ పార్టీలకు చెందిన పలువురు నాయకులు జనసేన పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ చైర్మన్ నాదెండ్ల మనోహర్ సమక్షంలో జనసేన పార్టీలో చేరారు. మాదారపు సత్యనారాయణ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ మాదారపు తాతాజీ, తిమ్మాపురం మాజీ ఎంపీటీసీ ముద్దన శ్రీనివాస్, శ్రీమతి రాజేశ్వరిలతో పాటు మరికొందరు పార్టీలో చేరిన వారిలో ఉన్నారు. పార్టీ పీఏసీ సభ్యులు పంతం నానాజీ ఆధ్వర్యంలో వీరంతా జనసేన కండువా కప్పుకున్నారు. వీరందరినీ సాదరంగా పార్టీలోకి ఆహ్వానించిన మనోహర్ అంతా కలసికట్టుగా పార్టీ బలోపేతానికి కృషి చేయాలని సూచించారు.

ఇప్పుడు సభ.. అనంతరం గ్రామాల దాహం తీర్చే ట్యాంకర్

శతఘ్ని న్యూస్: మంగళగిరి నియోజకవర్గం ఇప్పటం గ్రామంలో జరిగే జనసేన పార్టీ ఆవిర్భావ సభకు తరలివచ్చే పార్టీ శ్రేణుల దాహార్తి తీర్చేందుకు ఆ నియోజకవర్గం తరఫున ఏర్పాటు చేసిన తాగునీటి ట్యాంకర్ ను పార్టీ పీఏసీ చైర్మన్ నాదెండ్ల మనోహర్ జెండా ఊపి ప్రారంభించారు. బహిరంగ సభ అనంతరం మంగళగిరి నియోజకవర్గం పరిధిలో తాగునీరు అందని గ్రామాల దాహార్తిని ఈ ట్యాంకర్ తీరుస్తుంది. ఈ కార్యక్రమంలో పార్టీ ప్రధాన కార్యదర్శి బోనబోయిన శ్రీనివాస్ యాదవ్, జిల్లా అధ్యక్షులు గాదె వెంకటేశ్వరరావు, చేనేత వికాస విభాగం చైర్మన్ చిల్లపల్లి శ్రీనివాస్, తాడేపల్లి మండలాధ్యక్షులు సామల నాగేశ్వరరావు, దాసరి శివనాగేంద్రం, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

మీతో మీ కార్పొరేటర్ పదిహేడవ రోజు

శతఘ్ని న్యూస్: విశాఖ, అధినేత పవన్ కళ్యాణ్ ఆశీస్సులతో బుధవారం మీతో మీ కార్పొరేటర్ సమస్యలపై కలసి పోరాడదాం అనే కార్యక్రమంలో భాగంగా పదిహేడవ రోజుకి సి.బి.ఎం స్కూల్ వీధి, బంగారమ్మ మెట్ట, 33వ వార్డు ప్రాంతంలో ప్రతి ఇంటింటికి వెళ్లి వారి యొక్క సమస్యలు తెలుసుకొని.. 470 ఇల్లులు సర్వే చేయడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమం దక్షిణ నియోజకవర్గం నాయకులు గోపికృష్ణ(జికె) పర్యవేక్షణలో నిర్వహించబడింది, నాతో పాటు జనసైనికులు, వీరమహిళలు వచ్చి పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసినందుకు వారందరికీ మనస్ఫూర్తిగా ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నామని దక్షిణ నియోజకవర్గం జివిఎంసి ఫ్లోర్ లీడర్ జనసేన పార్టీ 33వ వార్డ్ కార్పొరేటర్ భీశెట్టి వసంతలక్ష్మి అన్నారు.

మండపేట ద్వారపూడి రోడ్డు వెంటనే నిర్మించాలి

★జనసేన రిలే నిరాహార దీక్ష.
★జనసేన దీక్షలకు అన్ని రాజకీయ పార్టీలు మద్దతు.

శతఘ్ని న్యూస్: మండపేట, ఇప్పనపాడు గ్రామంలో జనసేన పార్టీ అధ్వర్యంలో గత 3 రోజుల నుండి చేపట్టిన రిలే నిరాహార దీక్షలకు బుధవారం అన్ని రాజకీయ పార్టీల నాయకులు సంఘీభావాన్ని వ్యక్తం చేశారు. మండపేట బ్రిడ్జి నుండి ద్వారపూడి బ్రిడ్జి వరకు గల ఆర్ అండ్ బి రహదారి పూర్తిగా పాడైపోయిందని ఆ రోడ్డులో ఏర్పడిన గోతులు పూడ్చడానికి వేసిన కంకర, బూడిద వలన రోడ్డుకి చేర్చి ఉన్న ప్రజలందరి ఇళ్ళ నిండా దుమ్ముతో పెరికిపోయి వంటలు చేసుకోడానికి వీలులేకుండా ఉంటుందని ఆరోపించారు. ఈ రోడ్డులో వెంటనే బిటి రోడ్డు వేయాలని గత 3 రోజుల నుండి ఇప్పనపాడు గ్రామంలో జనసేన పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ వేగుళ్ళ లీలాకృష్ణ నాయకత్వంలో జనసేన మండల పార్టీ అధ్యక్షులు కుంచె ప్రసాద్ గారు చేస్తున్న నిరాహార దీక్షా శిబిరాన్ని బుధవారం ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరావు గారు సందర్శించి సంఘీభావాన్ని వ్యక్తం చేసారు. ఈ సందర్భంగా దీక్షా శిబిరంలో ఆయన మాట్లాడుతూ... 2018 డిసెంబర్ లోనే ఈ రోడ్డు నిమిత్తం ఆనాటి మఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయిడు హయాంలో రూ.10.00 కోట్లు మంజూరు అయ్యాయన్నారు. ఈ ప్రభుత్వం రాగానే దాన్ని రద్దు చేసారన్నారు. 2020 డిసెంబర్ నెలలో కేంద్ర ప్రభుత్వం రూ.25.00 కోట్లు ద్వారపూడి నుండి యానం వరకు ఇచ్చినప్పటికీ, ఈ రాష్ట్ర ప్రభుత్వం గుత్తేదారులు ఎవరికీ సొమ్ము చెల్లించకపోవడంతో గుత్తేదారులు ఎవరు టెండర్లు వేయడానికి ముందుకు రావడం లేదని దుయ్యబట్టారు. ఇది ముమ్మాటికి ఈ రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యమే తప్ప మరొకటిలేదని పేర్కొన్నారు. ఇకనైనా మండపేట నియోజకవర్గ వైస్సార్ సిపి ఇంచార్జిలు ముందుకు వచ్చి ద్వారపూడి నుండి యానం రోడ్డుతో పాటు, మండపేట నియోజకవర్గంలో పాడైపోయి ప్రజలు ఇబ్బంది పడుతున్న రహదారులను యుద్ధ ప్రాతిపదికన పూర్తిచేయాలని కోరారు. అనంతరం ద్వారపూడి నుండి యానం రోడ్డును పరిశీలించారు. వీరితో పాటు ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు మార్రెడ్డి శ్రీనివాసరావు, బీజేపీ నాయకులు కోనా సత్యనారాయణ, అన్ని పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

గురువారం, 10 మార్చి 2022



న్యాయపరమైన ఆటంకాలు లేకుండా ప్రభుత్వం ఉద్యోగాల నోటిఫికేషన్ విడుదల చేయాలి

★నిర్దిష్ట కాలపరిమితిలో ఉద్యోగాల భర్తీ పూర్తి చేయాలి
★ఉమ్మడి ఖమ్మం జిల్లా విద్యార్థి విభాగం డిమాండ్

శతఘ్ని న్యూస్: ఉమ్మడి ఖమ్మం జిల్లా, రాష్ట్ర ప్రభుత్వం భారీ సంఖ్యలో ఉద్యోగాలు భర్తీ చేయడానికి ప్రయత్నాలు చేయడం హర్షణీయం అని అదే సమయంలో న్యాయపరమైన ఆటంకాలు లేకుండా ప్రభుత్వం ఉద్యోగాల నోటిఫికేషన్ విడుదల చేసి నిర్దిష్ట కాలపరిమితిలో ఉద్యోగాల భర్తీ చేయాలని ఉమ్మడి ఖమ్మం జిల్లా జనసేన పార్టీ విద్యార్థి విభాగ కార్యనిర్వహక సభ్యుడు గంధం ఆనంద్ అన్నారు. గతంలో ఉద్యోగాల భర్తీ నోటిఫికేషన్ విడుదల చేసి న్యాయస్థానం జోక్యంతో సంవత్సరాల కాలం ఉద్యోగాలు భర్తీ కాలేదు అని అనేక మంది ఆత్మహత్యలు చేసుకున్న పరిస్థితి ఉందని రాష్ట్ర ప్రభుత్వం సకాలంలో ఉద్యోగ భర్తీ ప్రకీయ పూర్తి చేసి ముఖ్యమంత్రి కేసీఆర్ మాట నిలబెట్టుకోవాలని కోరారు.

రేషన్ వాహనాన్ని ప్రజల వద్దకే వచ్చేలా చేసిన కార్పొరేటర్ అభ్యర్థి హుసేన్ ఖాన్



శతఘ్ని న్యూస్: విజయనగరం నియోజకవర్గం, మేయర్ వెంపడం లక్ష్మీ కార్పొరేటర్ గా గెలిచిన 11వ డివిజన్ లో గత మూడు నెలలుగా స్వర్ణ రకం మధ్యస్త సన్న బియ్యం పంపిణీ చేసే వెహికల్ ప్రజల ఇంటి వద్దకు రాకుండా రేషన్ డిపో లోనే బియ్యం ఇతర సామాగ్రి ఇవ్వడం జరుగుతుంది. దీనిని గమనించిన విజయనగరం జిల్లా జనసేన నాయకులు కార్పొరేటర్ అభ్యర్థి హుసేన్ ఖాన్ అధికారులతో మాట్లాడి రేషన్ వాహనాన్ని ప్రజల వద్దకే వచ్చేలా చేయడం జరిగింది, గెలిచిన నాయకులు తమ కోసం పని చేయకపోయినా ఓడిపోయిన జనసేన పార్టీ నాయకులు మాత్రం ప్రజల కోసం పోరాటం చేయడం చూసి ప్రజలు హర్షం వ్యక్తం చేయడం జరిగింది.

జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవ అడ్డుకోవడం సమంజసం కాదు: దుర్గారావు మందపాటి

శతఘ్నిన్యూస్: దాచేపల్లిమండలపార్టీకార్యాలయంలోమంగళవారం జనసేన పార్టీ మండల నాయకులు పత్రికా సమావేశంలో మాట్లాడుతూ వైసిపి నాయకులు పోలీసులను అడ్డుపెట్టుకొని సభకు అడ్డంకులు సృష్టించడం సమంజసం కాదని, ఇప్పటికే దాచేపల్లిలో ట్రావెల్ ఏజెంట్ లను పోలీస్ స్టేషన్ కు పిలిపించుకుని బెదిరించినట్లు మా దృష్టికి వచ్చిందని ప్రజాస్వామ్య దేశంలో రాజకీయ పార్టీగా సభలు సమావేశాలు చేసుకునే నైతిక హక్కును కాలరాసే విధంగా పోలీసులు వ్యవహరించడం ప్రజల స్వేచ్ఛను హరించడమే అని. మీరు ఎంత బయపెట్టాలని చూస్తే అంతకు రెట్టింపుగా సభను విజయవంతం చేస్తాం తప్ప మీ తాటాకు చప్పుళ్లకు బయపడే ప్రసక్తే లేదని మండల పార్టీ అధ్యక్షుడు మందపాటి దుర్గారావు పేర్కొన్నారు. సభను జయప్రదం చేసే విధంగా ప్రజలు తరలి రావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి అంబటి మల్లి, మండల నాయకులు సొంటెం కొండలు, కోట మధు, కిచ్చంశెట్టి లక్ష్మీనారాయణ, అంబటి స్వామి, ఎస్సి నాయకులు పాముల కిషోర్, జక్కా సుబ్బయ్య, గురజాల నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

అతి తక్కువ సమయంలో 125 క్రియాశీలక సభ్యత్వాలు

శతఘ్ని న్యూస్: ఆచంట నియోజకవర్గం నుంచి ఏకైక వీరమహిళగా లాగ్-ఇన్ తీసుకొని అతి తక్కువ సమయంలో 125 క్రియాశీలక సభ్యత్వాలు చేసిన శ్రీమతి మేకల చంద్రకుమారి ని పెనుగొండ మండల వీరమహిళల ఆధ్వర్యంలో చిరు సత్కారం చేయడం జరిగింది. ఈ సందర్భంగా వీరమహిళలు మాట్లాడుతూ... ఆచంట నియోజకవర్గంలో ఏకైక వీర మహిళగా లాగ్-ఇన్ తీసుకొని 125 క్రియాశీలక సభ్యత్వాలు తక్కువ సమయంలో చేయడం మాకు ఎంతో గర్వకారణమని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో పెనుగొండ మండల వీరమహిళలు కంబాల మణిమాల, బళ్ళ ప్రసన్న, కొత్త కోటేశ్వరి, కాకి వెంకటలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహిస్తాం: పెండ్యాల శ్రీలత

★వైసీపీ ప్రభుత్వం ఎన్ని అడ్డంకులు సృష్టించినా మార్చి 14వ తేదీన జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహిస్తాం: పెండ్యాల శ్రీలత
★వైసీపీ ప్రభుత్వానికి పవన్ కళ్యాణ్ అంటే ఎందుకంత భయం

శతఘ్ని న్యూస్: జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలని వైసీపీ ప్రభుత్వం రాష్ట్రంలో అవలంభిస్తున్న వ్యతిరేక విధానాలను ఎండగడుతూ.. వైసీపీ అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలు ప్రజలకు తెలియజేసేలా ఆవిర్భావ దినోత్సవ సభ నిర్వహిస్తామని గతంలోనే పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ తెలియజేశారు. ఈ కారణంగా ఆవిర్భావ సభ సజావుగా నిర్వహిస్తే వైసిపి పార్టీ మనుగడ లేకుండా పోతుందని భావించి.. సభను అడ్డుకునేందుకు అనేక అడ్డంకులను సృష్టిస్తున్నారు. అయినప్పటికీ పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని రాష్ట్ర చరిత్రలో నిలిచిపోయే విధంగా నిర్వహించి తీరుతామని.. అనంతపురం జిల్లా నుండి వీరమహిళలు పెద్ద ఎత్తున హాజరవుతామని రాయలసీమ మహిళా విభాగం ప్రాంతీయ కమిటీ సభ్యురాలు పెండ్యాల శ్రీలత తెలియజేశారు.

మరణించిన వ్యక్తి కుటుంబాన్ని పరామర్శించిన మాకినీడి

శతఘ్ని న్యూస్: పిఠాపురం మండలం సింహాద్రిపురం గ్రామంలో గల్లా నాగమణి ఇటీవల మరణించడం జరిగింది. పిఠాపురం నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్చార్జ్ శ్రీమతి మాకినీడి శేషుకుమారి వారి నివాసానికి వెళ్ళి చిత్రపటానికి నివాళులు అర్పించి ప్రగాఢ సానుభూతి తెలియజేసి వారి కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని చెప్పి పరామర్శించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గోపు సురేష్, రౌతు శివబాబు, గల్లా గంగాధర్, రౌతు శివప్రసాద్, బొల్లం చంటి బాబు, శివ ప్రసాద్, అంజూరి లక్ష్మణ్, వీరలక్ష్మి, ధనలక్ష్మి, గంగాభవాని, వెంకటలక్ష్మి, జనసేన నాయకులు, వీరమహిళలు మరియు జనసైనికులు తదితరులు పాల్గొన్నారు.

శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

గురువారం, 10 మార్చి 2022



మత్స్యకారుల గ్రామాలకు భరోసా ఇచ్చిన కోరాడ సర్వేశ్వరరావు

శతఘ్ని న్యూస్: శ్రీకాకుళం నియోజకవర్గ ఇంఛార్జి జనసేన నాయకుడు కోరాడ సర్వేశ్వరరావు మత్స్యకార గ్రామాల్లో బందరవనిపేట గ్రామ దుమ్ము వారి స్ట్రీట్ రామ మందిరం కోసం 50000/ విరాళం అలాగే కె. మత్యాలేసం పోర్ట్ కళింగపట్నం గల్లి బట్టి వద్ద శివాలయం నిర్మాణం కొరకు 50000/- ప్రకటించారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు గుంటు శ్రీను, ఉదయ్ శంకర్, గురుప్రసాద్, బుడ్డ పునేష్ మరియు గ్రామ జనసేన కార్య కర్తలు పాల్గొన్నారు. జనసేన నాయకులు మాట్లాడుతూ ఇలాంటి మంచి మనసున్న జనసేన నాయకుడు శ్రీకాకుళం జిల్లాకు ఉండతం జనసైనికుల అదృష్టం అన్నారు.

మార్కాపురం జిల్లాగా ప్రకటించాలని జనసేన డిమాండ్

శతఘ్ని న్యూస్: ప్రకాశం జిల్లా, గిద్దలూరు ఎమ్మార్వో కార్యాలయం వద్ద.. మార్కాపురం జిల్లాగా ప్రకటించాలని గిద్దలూరు నియోజకవర్గ జనసేన ఇన్ ఛార్జ్ బెల్లంకొండ సాయి బాబు ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు. అభివృద్ధికి నోచుకోని పశ్చిమ ప్రకాశం ప్రాంతాన్ని దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం వ్యవహరించాలని ఈ సందర్భంగా బెల్లంకొండ సాయి బాబు అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి లంక నరసింహారావు, కంభం మండల నాయకులు తిరుమల శెట్టి వెంకట్ రావు, పోలు ప్రసాద్ పాల్గొన్నారు.

జనసేన పార్టీ ఆధ్వర్యంలో "శిల్ప" కు ఘన సన్మానం

శతఘ్ని న్యూస్: జనసేనపార్టీ ఆవిర్భావం నుండి క్షేత్ర స్థాయిలో పార్టీ బలోపేతం కోసం కృషి చేస్తున్న గుమ్మడిసాని శిల్పను జనసేన పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ మేరకు మంగళగిరిలోని జనసేనపార్టీ కార్యాలయంలో నిర్వహించిన అంతర్జాతీయ మహిళా దినోత్సవం కార్యక్రమానికి జనసేన పార్టీ వీరమహిళా విభాగం రాయలసీమ ప్రాంతీయ కమిటీ సభ్యులు పెండ్యాల శ్రీలత ఆధ్వర్యంలో జిల్లా నుండి పలువురు మహిళలు వెళ్లడం జరిగింది. పార్టీ కార్యక్రమాల్లో క్రియాశీలకంగా పాల్గొంటూ.. క్షేత్ర స్థాయిలో పార్టీ బలోపేతం చేస్తూ.. ఇటీవల జరిగిన ఎంపీటీసీ ఎన్నికల్లో అధికార వైసీపీ పార్టీ దౌర్జన్యాలకు ఎదురొడ్డి.. నార్పల ఎంపీటీసీ-1 ప్రదేశిక ప్రాంతం నుండి జనసేన పార్టీ తరుపున బరిలో నిల్చున్న గుమ్మడిసాని శిల్ప ను అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా జనసేన పార్టీ రాష్ట్ర కార్యాలయం నందు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా గుమ్మడిసాని శిల్ప మాట్లాడుతూ.. అధ్యక్షులు కొణిదెల పవన్ కళ్యాణ్ పార్టీలో మహిళలకు పెద్ద పీట వేస్తూ మహిళల కోసం పార్టీలో ప్రత్యేక విభాగాన్ని ఏర్పాటు చేసి దానికి వీరమహిళా అని నామకారణం చేసి మరింత గౌరవం పెంచారని. తన సేవలను గుర్తించి మంగళగిరిలోని రాష్ట్ర కార్యాలయంలో సన్మానించడం ఆనందంగా ఉందన్నారు. జనసేనపార్టీ అభివృద్ధి కోసం మరింత రెట్టింపు ఉత్సాహంతో పని చేసి, 2024 ఎన్నికల్లో జనసేనపార్టీ అధికారమే లక్ష్యంగా తన వంతు కృషి చేస్తానన్నారు.

యాక్సిడెంట్ లో గాయాలు పాలైన జనసైనికులకు అండగా జనసేన

శతఘ్ని న్యూస్: కురుపాంలో జనసైనికులు ఇద్దరు యాక్సిడెంట్ లో గాయాలు పాలైనారు.. ఆ విషయం తెలిసిన వెంటనే జనసేన పార్టీ తరుపున, మన రాష్ట్ర ప్రచారకార్యదర్శి బాబు పాలూరు, జనసైనికులు అందరూ.. యాక్సిడెంట్ లో గాయాలు పాలైన జనసైనికులను పరామర్శించి.. వారి కుటుంబాలకు అండగా ఉంటాం అని భరోసా ఇవ్వటం జరిగింది. యాక్సిడెంట్ లో గాయాలు పాలైన జనసైనికులను పరామర్శ చేయటానికి కురుపాం జనసేన నాయకులు, జనసైనికులు, పార్వతీపురం సీతానగరం మండలాల నుంచి జనసైనికులు కూడా వచ్చి.. జనసేన పార్టీ మీకు అండగా ఉంటుంది అని వారి కుటుంబాలకు హామీ ఇవ్వటం జరిగింది.

సర్వేపల్లి నియోజకవర్గంలో విలేకరుల సమావేశం

శతఘ్ని న్యూస్: సర్వేపల్లి నియోజకవర్గం, వెంకటాచలం మండలం, సర్వేపల్లి జనసేన కార్యాలయం నందు నియోజకవర్గ నాయకులు బొబ్బేపల్లి సురేష్ బాబు ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేయటం జరిగింది. సర్వేపల్లి నియోజవర్గాన్ని నెల్లూరు జిల్లాలో ఉంచాము అని చెప్పి అధికార పార్టీ నాయకులు డబ్బా కొట్టుకుంటున్నారు. సర్వేపల్లి నియోజకవర్గ అభివృద్ధిని గాలికి వదిలేసి పూలాభిషేకాలు, పాలాభిషేకాల మీద ఎక్కువ దృష్టి చూపిస్తున్నారు. కొత్త జిల్లాల ఏర్పాట్లలో భాగంగా చిత్తూరు జిల్లాలో ఉన్న చంద్రగిరి బాలాజీ జిల్లా(తిరుపతి)లో ఉంది.. అలాగే నెల్లూరుకి ఆనుకొని సర్వేపల్లి నియోజకవర్గం ఉంది.. ఇందులో ప్రత్యేకత ఏముందో మాకు ఐతే తెలియడం లేదు. సర్వేపల్లిని నెల్లూరు జిల్లాలో ఉంచకపోతే జనసేన పార్టీ చూస్తూ ఊరుకోదు. బుధవారం నెల్లూరు జిల్లాలో ప్రభుత్వ రంగంలో కొనసాగే థర్మల్ ప్లాంట్ ప్రవేటికరణను వ్యతిరేకిస్తూ భూములు ఇచ్చిన స్థానిక రైతులు, కాంట్రాక్ట్ ఉద్యోగులు, ప్రభుత్వ ఉద్యోగులు ఆందోళన చేస్తుంటే సర్వేపల్లి శాసన సబ్యులకు పట్టదా.. అదేవిధంగా పండించిన పంటకు గిట్టుబాటు ధరలేఖ రైతులు ఇబ్బందులు పడుతుంటే.. పండించిన పంటకు పుట్టికి(860 కే జి)కి 25000 వేల రూపాయలు గిట్టుబాటు ధర కేటాయించవలసిన ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు ఉంటే సర్వేపల్లి శాసన సబ్యులు ఆసంబ్లీలో ఉండీ రైతులు ప్రక్షాన ఎందుకు మాట్లాడలేక పోతున్నారు. దయచేసి నియోజకవర్గం మీద దృష్టి పెట్టండి సమస్యలు పరిష్కారించండి తర్వాత పాలాభిషేకం పూలాభిషేకం చేసుకోవచ్చు.

ఈ కార్యక్రమంలో పినిశెట్టి మల్లికార్జున, శివరాత్రి సందీప్, పాలపర్తి చరణ్, బొబ్బేపల్లి మల్లికార్జున, పిల్లల సురేంద్ర తదితరులు పాల్గొన్నారు.



శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

గురువారం, 10 మార్చి 2022

క్రియాశీలక సభ్యత్వ నమోదు విజయవంతం

శతఘ్ని న్యూస్: జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ కార్యకర్తల క్షేమం కోసం, వారి కుటుంబాలకి అండగా నిలవడం కోసం పార్టీతో అనుసంధానంగా ప్రతిష్టాత్మకంగా తీసుకువచ్చిన క్రియా శీలక సభ్యత్వం తీసుకుంటే కార్యకర్తలకు ఏవైనా అనుకొని ఘటనలు జరిగినప్పుడు 5 లక్షల రూపాయల ప్రమాద భీమా, 50 వేల రూపాయలు మెడికల్ బీమా వర్తిస్తుంది. బేస్తవారిపేట మండల పరిధిలో 300 మందికి పై చిలుకు ఈ సదవకాశాన్ని వినియోగించుకున్నారు. ఇందుకు సహకరించిన నియోజక వర్గ ఇన్ ఛార్జ్ బెల్లంకొండ సాయి బాబు, బేస్తవారిపేట మండల నాయకులకి మరియు జనసై నికులకి బేస్తవారిపేట మండల అధ్యక్షుడు పిడతల సాయి ధన్యవాదాలు తెలియజేసారు.

పోలవరం నియోజకవర్గంలో 2586 సభ్యత్వాలు

టి నర్సాపురం మండలం
అడపా నాగరాజు 167
ఆళ్ళ సత్యనారాయణ 36
దాసరి గోపీచంద్ 20
సాయిల వెంకటేశ్వరరావు 13
టోటల్ 236

కుక్కునూరు మండలం
ములిశెట్టి యుగంధర్ 46
మొదుంపరపు వెంకన్నబాబు 12
కుక్కునూరి సీతారామయ్య 16
గాడిద వెంకటేశ్వర్లు 16
టోటల్ 90

జీలుగుమిల్లి మండలం
చిర్రి రాంపండు 107
కొపపుల శ్రీకాంత్ 26
బండారు అనీల్ 76
వీరంకి వెంకటేశ్వరరావు 14
కర్రి మహేష్ 14
కోల మధు 42
టోటల్ 279

పోలవరం మండలం
చీకట్ల సాయికృష్ణమూర్త 90
జల్లేపల్లి సాయిమణికంఠ 41
వనిమిరెడ్డి సీతయ్య 70
తోట మనోజ్‌కుమార్ 80
జక్కు జయరాజు 30
టోటల్ 310

బుట్టాయగూడెం మండలం
పాదం నాగకృష్ణ 162
తెల్ల రవిప్రసాద్ 121
జ్ కృష్ణమూర్తి 8
తామా సురేష్ 20
టోటల్ 311

వేలేరుపాడు మండలం
గణేశుల ఆదినారాయణ 63
మేచినేని సంజయ్ 18
పొట్ల మోహన్‌దొర 17
కొర్రి కౌషిక్ 21
టోటల్ 119

కొయ్యలగుడెం మండలం
దాకారపు మధు 542
మందపాటి రాజేష్ 245
కోనా రాజ్‌కుమార్ 191
మేడిన కన్నయ్య 162
మద్దు తేజ విశ్వనాద్ 101
టోటల్ 1241

236
90
279
310
311
119
1241
2586 టోటల్

మొత్తం నియోజకవర్గంలో చేయించిన క్రియాశీలక సభ్యత్వాలు ఈ కార్యక్రమంలో చాలా కష్టపడిన వాలెంట్రీలకు మండల అధ్యక్షులకు గ్రామ అధ్యక్షులకు అందరు నాయకులు కార్యకర్తలకు పేరుపేరునా హృదయపూర్వక ధన్యవాదములు తెలియజేయడం జరిగింది.

542 క్రియాశీలక సభ్యత్వాలు చేసిన దాకారపు మధు

శతఘ్ని న్యూస్: పోలవరం, కొయ్యలగూడెం, మనిషిలో ప్రతిభ పనిచేయడంతో భయటపడుతుంది పార్టీ అంటే ప్రాణంగా ఎంతో సహనంతో ఓర్పుతో అన్నిటికీ మించి అభిమానంతో వాలెంట్రీగా తన కర్తవ్యం నిర్వర్తించి పశ్చిమగోదావరి జిల్లాలో అందరికన్నా ఎక్కువగా 542 క్రియాశీలక సభ్యత్వాలు చేయించిన జనసైనికుడు దాకారపు మధుకి, తన వెన్నెంటే ఉండి ముందుకు నడిపించిన కొయ్యలగూడెం మండల అధ్యక్షులు తోట రవికి హృదయపూర్వక అభినందనలు తెలిపిన చిర్రి బాలరాజు పోలవరం ఇంచార్జి.

మామిడికుదురు మండలంలో ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు

శతఘ్ని న్యూస్: మామిడికుదురు మండలం జనసేన పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం (మార్చి 8) వ తేదీన అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో భాగంగా జనసేన పార్టీ తరపున మహిళా ప్రజా ప్రతినిధులను మరియు వీరమహిళలను సత్కరించి మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా వీరమహిళలచే కేక్ కటింగ్ నిర్వహించడం జరిగినది.

24 గంటల్లో 100 క్రియాశీలక సభ్యత్వాలు

శతఘ్ని న్యూస్: ఆచంట నియోజకవర్గం నుంచి 24 గంటల్లో 100 క్రియాశీలక సభ్యత్వాలు చేసిన శ్రీమతి మేకల చంద్ర కుమారిని మహిళా దినోత్సవం సందర్భంగా జిల్లా ఉపాధ్యక్షులు వెంగళదాసు దానయ్య ఆధ్వర్యంలో చిరు సత్కారం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు కంబాల బాబులు, పెనుగొండ వార్డు సభ్యులు చిట్నిడి రాము, బళ్ళ మాధవ్, తోట సురేంద్ర, వీరమహిళలు మణిమాల, బళ్ళ ప్రసన్న, నూకల సాయి, మణికంఠ, అందాల అయ్యప్ప, తదితరులు పాల్గొన్నారు.

500 జనసేన పార్టీ క్రియాశీలక సభ్యత్వాలు పూర్తిచేసిన గర్భాన

శతఘ్ని న్యూస్: పాలకొండ నియోజకవర్గంలో అత్యధికంగా 500 జనసేన పార్టీ క్రియాశీలక సభ్యత్వాలు పూర్తి చేసినటువంటి పాలకొండ నియోజకవర్గ జనసేన పార్టీ నాయకులు గర్భాన సత్తిబాబుకి శ్రీకాకుళం జిల్లా మరియు వీరఘట్టం, పాలకొండ, భామిని, సీతంపేట మండలాల జనసైనికులు తరుపున హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేసారు.

మహిళా దినోత్సవ వేడుకలలో పాల్గొన్న పెండ్యాల శ్రీలత

శతఘ్ని న్యూస్: జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ సూచన మేరకు.. రాజకీయ వ్యవహారాల కమిటీ చైర్మన్ నాదెండ్ల మనోహర్ అధ్యక్షతన.. జనసేన పార్టీ మంగళగిరి రాష్ట్ర ప్రధాన కార్యాలయంలో మహిళా దినోత్సవ వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ వేడుకలకు అనంతపురం జిల్లా నుండి రాయలసీమ మహిళా విభాగం ప్రాంతీయ కమిటీ సభ్యురాలు పెండ్యాల శ్రీలత హాజరై.. సమాజంలో స్త్రీల ప్రాముఖ్యత గురించి వివరించి.. పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ మహిళలకు రాజకీయాలలో పెద్దపీట వేశారని.. మహిళల హక్కుల పరిరక్షణకు, జనసేన పార్టీ అభివృద్ధికి కృషి చేస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాయలసీమ ప్రాంతీయ కమిటీ సభ్యురాలు పద్మావతి, సంయుక్త కార్యదర్శులు జయమ్మ, అనురాధ, వీరమహిళలు పాల్గొనడం జరిగింది.

పెనుగొండ మండలంలో 1,125 క్రియాశీలక సభ్యత్వాలు

దార్లంక మారుతీ — 220
కొండవీటి శ్రీనివాస్ — 193
మొఖమాట్ల కృష్ణకాంత్ — 139
మేకల చంద్రకుమారి — 125
అడ్డాల మధు — 121
పోతుల ధనరాజ్ — 90
శీలం బాబి భాస్కర్ — 67
తోట సురేంద్ర – 50
మందా నవీన్ — 35
వలవల జితేంద్ర — 35
సాద ఆదినారాయణ — 19
కానూరి లక్ష్మణ్ — 18
పొల్నాటి సుబ్రహ్మణ్యం — 13
———-
1,125
———-

శతఘ్ని న్యూస్: పెనుగొండ మండలంలో 1,125 క్రియాశీలక సభ్యత్వాలు చేయడానికి సహకరించిన 15 గ్రామాల జనసైనికులకు, నాయకులకు, వీరమహిళకు పేరు పేరునా హృదయ పూర్వక ధన్యవాదాలు. మీ యొక్క సహాయ సహకారాలు ఎల్లప్పుడూ పెనుగొండ మండలానికి ఇలానే ఉండాలని ఆశిస్తున్నామని తెలిపారు.

మామిడికుదురు మండలంలో మొత్తం 1872 క్రియాశీల సభ్యత్వాలు

★జనసేన పార్టీ క్రియాశీలక సభ్యత్వ నమోదు కార్యక్రమంలో భాగంగా మామిడికుదురు మండలంలో సభ్యత్వ నమోదు పూర్తి
కొమ్ముల రాము — 570
వెన్నంరెడ్డి సాగర్ ——— 282
తోట సురేష్ ————————-270
మేండా వెంకట్రావు ———220
బోసం సతీష్ ———————— 218
కొమ్ముల శివసాయి ——–198
బయ్య ఆనంద్ ————————-114
మామిడికుదురు మండలంలో మొత్తం 1872 క్రియాశీల సభ్యత్వాలు నమోదు అవడం జరిగింది. పి గన్నవరం నియోజకవర్గంలో వ్యక్తిగత అత్యధిక నమోదు స్కోరు మన మండల వ్యక్తి కావడం మనందరికీ గర్వకారణం పార్టీ అభివృద్ధి కోసం కృషిచేసిన పై వ్యక్తులకు సహకరించిన పెద్దలకు, నాయకులకు కార్యకర్తలకు జనసేన సైనికులకు గ్రామ శాఖ అధ్యక్షులకు, మండల కమిటీకి,ముఖ్యంగా నమోదు ప్రక్రియలో లాగిన్ ఐడీ తీసుకుని కష్టపడిన వారికి మండల పార్టీ తరపున నా తరపున హృదయపూర్వక అభినందనలు తెలిపారు.